క్లుప్తంగా

యాసంగి పత్తిపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న రామకృష్ణ

కాగజ్‌నగర్‌రూరల్: యాసంగిలో ప్రయోగాత్మకంగా వేసిన పత్తి పంటలపై రైతులకు వ్యవసాయాధికారి రామకృష్ణ అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని మోసం, సీతానగర్ గ్రామాల్లో రైతులు యాసంగిలో సాగు చేస్తున్న పత్తి పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తగిన సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఆయిల్‌పాం తోటలపై మొగ్గు చూపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవో శైలేష్, రైతులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న కృష్ణమాచారి

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలో ఈనెల 6న నిర్వహించనున్న సీఐటీయూ మండల మహాసభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి పిలుపునిచ్చారు. మండలంలోని ఎల్లూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా స్కీంలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు మరిచిపోయారని విమర్శించారు. చంద్రశేఖర్, సురేందర్, సంగీత, రావుజీ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను సంఘం మండల అధ్యక్షుడు గుండు యాదగిరి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పీఆర్‌టీయూ పనిచేస్తుందన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, జాఫర్, జిల్లా కార్యదర్శులు రాధాకృష్ణ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు నగేష్, కళావతి, భారతి, సమ్మయ్య, ప్రియాంక, అర్షియా సుల్తానా, సుప్రియ, శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

కెరమెరి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్లను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే ప్రకాశ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. సంఘ బాధ్యులు భరత్‌రావు, లెవన్‌కుమార్, తదితరులు ఉన్నారు.

18లోగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలి

కాగజ్‌నగర్‌టౌన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్ తీసుకున్న రెగ్యులర్ డిగ్రీ విద్యార్థులు సెమిస్టర్ 1, 3, 5 పరీక్షల ఫీజును ఈనెల 18లోగా ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ తూదూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.

'బీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్ తప్పదు'



మాట్లాడుతున్న ఆంజనేయులు గౌడ్

రెబ్బెన: బీఆర్‌ఎస్ వీఆర్‌ఎస్ తీసుకునే రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పులికుంట, తక్కళ్లపల్లి, రోళ్లపాడు, రెబ్బెనలో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 7న ఆసిఫాబాద్‌లోని ప్రేమల గార్డెన్‌లో నిర్వహించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు బూత్‌స్థాయి కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ప్రభారీ రావుల రాజేందర్, మండల అధ్యక్షుడు గోలెం తిరుపతి, జిల్లా నాయకులు రాంబాబు, ప్రధాన కార్యదర్శులు ఓదెలు, నవీన్‌గౌడ్, ఉపాధ్యక్షుడు కనకయ్య పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

ఆసిఫాబాద్: సావిత్రీబాయి పూలే మహిళల హక్కుల కోసం ఉద్యమించిన మహోన్నత వ్యక్తని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్‌తో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింగిల్‌విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, ఎంపీడీవో శశికళ, బీఆర్‌ఎస్ నాయకులు నిసార్, అహ్మద్, గుణవంత్, బాబురావు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సావిత్రీబాయి చిత్రపటానికి న్యాయవాదులు పూలమాల వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీశ్‌బాబు, న్యాయవాదులు రజిహైదర్, నికోడె రవీందర్, రావర్తి రవీందర్, చంద్రకుమార్, ప్రదీప్ నాయక్, విద్యాసాగర్, శ్యాంరావు, కిషోర్ పాల్గొన్నారు.

దహెగాం: మండలంలోని ఇట్యాల, బొర్లకుంట తదితర గ్రామాల్లో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని మాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్యాల గ్రామ మాలీ సంఘం అధ్యక్షుడు భీంరావ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొర్లకుంట గ్రామంలో సర్పంచ్ రత్నం మధూకర్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మాలీ సంఘం నాయకులు వశాకె తిరుపతి, సాంబయ్య, భీమయ్య, సోమయ్య, నగేశ్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని భట్‌పల్లి గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.నాగేశ్వర్‌రావు, రాస్పెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతు, గ్రామసర్పంచ్ ఉమా, మాజీ ఎంపీటీసీ పిర్సింగుల పోచయ్య, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు దుర్గం విస్తారు, పర్వతి రాజేశ్వర్‌రావు, యూఎస్ చారి పాల్గొన్నారు.

మొదటి మహిళా ఉపాధ్యాయిని..



ఆసిఫాబాద్: ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సక్కు, నాయకులు

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని కోసిని గ్రామ చౌరస్తాలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ నగునూరి శ్రీనివాస్, నాయకులు కలికోట రమణయ్య, లక్ష్మినారాయణగౌడ్, దేవయ్య, తాజుద్దీన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: మండల కేంద్రంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెందోర్ మోతిరాం సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా సాధికారత కోసం పూలే ఎంతో సేవ చేశారని, బాలికల కోసం విద్యాలయాన్ని ఏర్పాటుచేసి బాలికా విద్యను ప్రోత్సహించారన్నారు. సర్పంచ్ బైనాబాయి, మాలీ సంఘం నాయకులు కావ్‌డే తుల్సిరాం, సెండే నారాయణ, సుభాష్, మోతిరాం, సకారాం, తిరుపతి, బాలాజీ, శ్యాంరావు, అశోక్, ఉత్తం నాయక్, సుధాకర్ ఉన్నారు.

సిర్పూర్(టి): సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రీబాయి పూలేల విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ చేశారు. వైస్ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి: సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు సెద్మకి రాము, ఉపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, నాగేశ్ తదితరులు ఉన్నారు.

వాంకిడి: మండలంలోని ఖిరిడి, కనర్‌గాం, ఖమాన, వాంకిడి గ్రామాలతో పాటు పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.

రెబ్బెన: సావిత్రీబాయి పూలే జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. లేతన్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయుడు సాయికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాల: సావిత్రీబాయి పూలే చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరు నడవాలని మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మాలి సంఘం భవనంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, సర్పంచులు శ్రీనివాస్, రమేష్, నిహారిక, వైస్‌ఎంపీపీ అమ్మక్క, పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ప్రజా కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిర్పూర్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతి నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. టీఎస్ యూటీఎఫ్ కాగజ్‌నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆసిఫాబాద్‌అర్బన్: అణగారిన వర్గాలు, బాలికల విద్య కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలే చదువుల తల్లి అని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. సావిత్రీబాయి పూలే సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని వడ్డెగార్డెన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోసే శంకర్, రేగుంట కేశవరావు, రూప్‌నర్ రమేశ్, జయరాం, మారుతి పటేల్ పాల్గొన్నారు.



దహెగాం: నివాళులర్పిస్తున్న నాయకులు



కాగజ్‌నగర్‌రూరల్: నివాళులర్పిస్తున్న సిబ్బంది



వాంకిడి: కళాశాలలో పూలమాల వేస్తున్న సిబ్బంది



తిర్యాణి: పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



సిర్పూర్(టి): మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప



కెరమెరి: నివాళులర్పిస్తున్న ఎంపీపీ మోతిరాం



కౌటాలలో పూలమాల వేస్తున్న నాయకులు



రెబ్బెన: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

'మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'



ర్యాలీగా తరలివస్తున్న మాలీ కులస్తులు

బెజ్జూర్: మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు పోరాటం ఆగదని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్‌రావు స్పష్టం చేశారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన మాలీ కులస్తులు మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంతరావు, జిల్లా అధ్యక్షుడు శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కొట్రంగి రామకృష్ణలు మాట్లాడుతూ యువత పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి హనుమంతు, మండల అధ్యక్షులు గంగారాం, అశోక్, సర్పంచ్‌లు శారద భీమ్‌రావ్, శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు బాబురావు, నాయకులు బాబురావు, సురేశ్, వెంకటేశ్, అంజయ్య, శంకర్, రమేశ్, మోహన్, అనంతరావు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మాలీ కులస్తులను ఎస్‌టీ జాబితాలో వెంటనే చేర్చాలని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యాంరావు అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. బారెగూడ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో శ్యాంరావు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత్, డివిజన్ అధ్యక్షుడు నాందేవ్, డివిజన్ ఉపాధ్యక్షులు శంకర్, మండల అధ్యక్షుడు బాపురావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ముత్తంపేట్ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు సందీప్, జయంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్యామ్‌రావు

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

• అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

కెరమెరి(ఆసిఫాబాద్): విద్యార్థులకు అర్థమయ్యేలా టీఎల్‌ఎంలు వినియోగిస్తూ పాఠ్యాంశాలు బోధించాలని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు టీఎల్‌ఎం మేళాలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు రావడంతో జిల్లా విద్యార్థులు ప్రగతిని సాధించగలుగుతున్నారన్నారు. కెరమెరి మండలంలోని పలు పాఠశాలలను సందర్శించినప్పుడు పిల్లల నుంచి స్పందన వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. పెంచికల్‌పేట్ మండలంలో ఓ ఉపాధ్యాయురాలు గొడుగు, పుస్తకాలతో వాగు దాటి వెళ్లి విధులకు హాజరవడం చూసి గర్వపడ్డానని పేర్కొన్నారు. ఝరి యూపీఎస్‌లో ఏర్పాటు చేసిన బాలసభ సంతోషనిచ్చిందన్నారు. ఒకేచోట హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వేరే ప్రాంతానికి ఒకదానికి తరలించాలని వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం కోరారు. అనంతరం ఉత్తమ టీఎల్‌ఎంలను ప్రదర్శించిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెందోర్ మోతీరాం, జెడ్పీటీసీ దుర్పతబాయి, సర్పంచ్ బైనాబాయి, ఉపసర్పంచ్ నిసార్, ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి ఆడే ప్రకాశ్, అధికారులు రమేశ్, భరత్, నాయకులు ఉత్తం నాయక్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని ఉమ్మడి నజ్రూల్‌నగర్, భట్‌పల్లి పాఠశాలల్లో టీఎల్‌ఎం మేళాలను నిర్వహించారు. నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.12 పాఠశాలలో మేళాను జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. భట్‌పల్లి, నజ్రూల్‌నగర్ పాఠశాలల్లో మేళాలను డీఈవో అశోక్ పరిశీలించారు. ఎంఈవో బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి మధూకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళా అలరించింది. మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు. ఉత్తమ టీఎల్‌ఎం తయారు చేసిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంపీపీ జాజిమొగ్గ సుజాత, తహసీల్దార్ సరిత, ఎంఈవో రమేష్‌బాబు, ఎస్సై విజయ్‌కుమార్, ఎఫ్ఎల్ఎస్ మండల నోడల్ అధికారి యాదగిరి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు భానుప్రకాష్, శ్రీనివాస్‌గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెబ్బెన: మండలంలోని నంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయి టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు బోధన ఉపకరణాలను ప్రదర్శించారు. ఉత్తమ పరికరణాలను జిల్లాస్థాయిలో నిర్వహించే మేళాకు ఎంపిక చేశారు. జెడ్పీటీసీ సంతోష్, ఎంఈవో వెంకటేశ్వరస్వామి, సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, మాధవి, మండల నోడల్ అధికారి అనురాధ బాయి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు చరణ్‌దాస్, ప్రవీణ్, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌటాల: ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లోని నైపుణ్యాలు వెలికితీసేందుకు టీఎల్‌ఎం మేళా నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సోమయ్య అన్నారు. మంగళవారం కౌటాలలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, మండల నోడల్ అధికారి హన్మంతు, హెచ్‌ఎంలు రమేష్, నానాజీ, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



పెంచికల్‌పేట్‌లో మేళాను పరిశీలిస్తున్న అధికారులు



కాగజ్‌నగర్‌రూరల్: మేళాను పరిశీలిస్తున్న డీఈవో

వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

• కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాలోని గుండి వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం గుండి వాగుపై నిర్మిస్తున్న వంతెనను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. వంతెన సంబంధిత పిల్లర్ల ఎత్తు పెంచి నిర్మించనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభం అయ్యేలోగా వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ రామ్మోహన్ రావు, డీఈ కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, జేఈ రాంకిరణ్, నాయకులు గోపాల్, రవీందర్ తదితరులు ఉన్నారు.

ఈవీఎంలకు కట్టుదిట్టమైన భద్రత

ఆసిఫాబాద్‌అర్బన్: ఈవీఎం యంత్రాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించినట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను మంగళవారం అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి సందర్శించారు. హైదరాబాద్ ఈసీఎల్ నుంచి వచ్చిన 1057 బ్యాలెట్ యూనిట్లు, 825 కంట్రోల్ యూనిట్లను స్కాన్ చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి భద్రపరిచామన్నారు. తహసీల్దార్ రామ్మోహన్, డీటీలు జితేందర్, పోచయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



వంతెన పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

బ్యాంకు సేవలపై కళాజాత

కెరమెరి: తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలపై మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా పాటలు, నృత్యాలు, కృత్యాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న సేవలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ హబిబుల్లా, ఎంఎస్‌వో ఆడే ప్రకాశ్, గోయగాం క్లస్టర్ హెడ్‌మాస్టర్ నల్లగొండ రమేశ్, కళాకారులు రమేశ్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

బోదకాలు వ్యాధిగ్రస్తులకు పరికరాల పంపిణీ

చింతలమానెపల్లి: మండలంలోని 60 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులకు పరికరాలు మంజూరు కాగా మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని బాబాపూర్ -రవీంద్రనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధితులకు అందజేశారు. పరికరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి క్రిష్ణవేణి సూచించారు. హెల్త్ సూపర్ వైజర్ ఇందిర పాల్గొన్నారు.

ముగిసిన 71వ గీతా జ్ఞాన యజ్ఞం

కాగజ్‌నగర్‌టౌన్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో డిసెంబర్ 22న ప్రారంభమైన 71వ గీతా జ్ఞాన యజ్ఞం మంగళవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు చీలమంతుల ఛత్రపతి, కాసం శ్రీనివాస్, గిరీశ్‌కుమార్, సత్యనారాయణ ఉన్నారు.

కమ్మేసిన మంచు దుప్పటి





దహెగాం మండలాన్ని మంగళవారం మంచు దుప్పటి కమ్మేసింది. తెల్లవారుజామున రోడ్లపై, పొలాల్లో దట్టమైన పొగమంచు కప్పుకుంది. ఈ దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. – దహెగాం

దుప్పట్లు పంపిణీ

తిర్యాణి: పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలంలోని గీసిగూడ గ్రామంలో మంగళవారం 50 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా :
9010608462
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కొమురంభీం ఆసిఫాబాద్ :
తిరుపతి, ACO - 7997958206
సిర్పూర్ కాగజ్‌నగర్ : కె.విజయకుమార్, S.R. - 7672055661
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899